క్లుప్తంగా

పాడి రైతులకు గిట్టుబాటు ధర

రామసముద్రం: జగనన్న పాల వెల్లువలలో పాడి రైతులకు మంచిగిట్టుబాటు ధర కల్పించనున్నట్లు ఏపీఎం శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం జగనన్న పాల వెల్లువలో భాగంగా కెసి.పల్లె గ్రామ సచివాలయంలో పాడి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుంగనూరు డీసీసీబీలో పాడి రైతులకు స్వల్ప కాలిక, దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పాల సేకరణ కేంద్రాన్ని రెగ్యులర్‌గా నడిపించుట, పశువులకు దాణా, పాడి రైతులకు లీటర్ పాలకు రూ.36 నుంచి రూ.40 వరకు గిట్టుబాటు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే నగదు ప్రోత్సాహకాలు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నారాయణస్వామి, పాడుపు సంఘాల సభ్యులు, సర్పంచ్, బ్యాంకు సిబ్బంది, అమూల్‌సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

ములకలచెరువు: స్థానిక ఎస్‌ఈబీ కార్యాలయంలో వివిధ కేసులో పట్టుబడిన వాహనాల వేలం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఈబీ సీఐ మల్లిక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు రూ.5 వేలు టోకన్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సీఐ కోరారు.

సారా స్వాధీనం

కేవీపల్లె : పది లీటర్లు సారా స్వాధీనం చేసుకుని నిందితున్ని అరెస్ట్ చేసినట్లు పీలేరు సెబ్ సీఐ వై. గురుప్రసాద్ తెలిపారు. మండలంలోని నక్కలదిన్నెవడ్డిపల్లెలో సారా విక్రయిస్తున్నట్లు అందిన సమాచారంలో సెబ్ అధికారులు దాడి చేశారు. గ్రామానికి చెందిన ఎ. యల్లప్ప సారా కలిగి ఉండగా అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ లక్ష్మీనరసయ్య, సిబ్బంది యోగానంద, మునిసుందరం, సుధాకర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

మదనపల్లె సిటీ: వెలుగు దివ్యాంగుల పాఠశాల, వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు పద్మజ వర్ధంతి పురస్కరించుకుని మంగళవారం అమ్మచెరువుమిట్టవద్దనున్న వెలుగు పాఠశాలలో సిబ్బందికి చీరలు, యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. వెలుగు సెక్రటరీ ఉదయమోహన్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపాలని 1997లో వెలుగు సంస్థను ప్రారంభించారన్నారు. వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, రమణరావు, వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీలో కృష్ణారెడ్డికి చోటు


కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

రామసముద్రం: వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీలో రామసముద్రం మండలానికి చెందిన మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు కొండూరు కృష్ణారెడ్డికి స్థానం దక్కినట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియామకమైన కృష్ణారెడ్డిని ఎమ్మెల్యే శ్యాలువ కప్పి ఘనంగా సన్మానించారు. పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషిచేస్తానని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల కన్వీనర్ భాస్కర్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి, వైస్‌ఎంపీపీ రమణారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు అభినందించారు.

సీఎం జగన్ ఆశయాన్ని సఫలం చేయాలి

వాల్మీకిపురం: యువత ఉజ్వల భవిష్యత్తు కోసం పరితపిస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాన్ని సఫలం చేయాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ, నిరుపేద యువతకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడమే రాష్ట్రంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

గుర్రంకొండ: మానవ అక్రమ రవాణాపై అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్వీ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ నాగమల్లయ్య, రీడో సంస్థ ప్రధాన కార్యదర్శి ఐలా ఈశ్వరయ్య అన్నారు. మంగళవారం స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాలలో మానవ అక్రమరవాణా అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మానవ అక్రమణ రవాణా ప్రస్తుత నాగరిక ప్రపంచంలోనూ జరగుతుండడం దురదృష్ట కరమన్నారు. ఇలాంటి సంఘటనలను సమష్టిగా ఎదుర్కోవాల్సి ఉందన్నారు.

జెడ్పీ హైస్కూల్‌కు స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డు

మదనపల్లె సిటీ: మదనపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలకు స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఏటా ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా క్రీడల్లో ప్రతిభ కనబరిచే పాఠశాలకు క్రీడా ప్రతిభా అవార్డుతో సత్కరిస్తారు. ఈ విద్యా సంవత్సరం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. మంగళవారం రాయచోటిలో జరిగిన కార్యక్రమంలో డీఈఓ శ్రీరాం పురుషోత్తం చేతుల మీదుగా హెచ్‌ఎం సుబ్బారెడ్డి అవార్డు అందుకున్నారు.

అమ్మ భాషతోనే ఆత్మగౌరవం

- ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు
- మాతృభాషపై పట్టు సాధిస్తే ఇతర భాషలు నేర్చుకోవడం సులభం
- తెలుగు భాషా రచయితలు, కవులకు సన్మానం


బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రచయిత టీఎస్ఏ.కృష్ణమూర్తికి సన్మానం

మదనపల్లె : ప్రపంచంలో ఎన్నో భాషల్లో నిష్ణాతులున్నప్పటికీ మాతృభాషను అభిమానించడం ప్రతి ఒక్కరి బాధ్యత. అమ్మ భాషను గౌరవిస్తే ఆత్మగౌరవం పెరుగుతుంది. ఏ జాతి అయితే మాతృభాషను కీర్తిస్తుందో...ఆ జాతి మరింత అభివృద్ధి చెందుతుందని ప్రముఖ కథానవలా రచయిత టీఎస్ఏ. కృష్ణమూర్తి అన్నారు. వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బిసెంట్ థియోసఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వారంరోజులుగా నిర్వహిస్తున్న తెలుగు భాషా వారోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ దేరంగుల శ్రీనివాస్ (కవితశ్రీ) విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలుగు మన మాతృభాషని, తల్లి భాషను విస్మరించొద్దన్నారు. విద్యార్థులు భాషా స్పృహ కలిగి ఉండాలని, ఏ శాస్త్రాన్ని అధ్యయనం చేసినా భాషాపాటవం లేకపోతే వారి విజ్ఞానం సమాజానికి అందకుండా పోతుందన్నారు. విద్యార్థులు మొదట మాతృభాషపై పట్టుసాధిస్తే పరాయిభాషలపై పట్టు వస్తుందన్నారు. ప్రముఖ కథానవలా రచయిత టీఎస్ఏ.కృష్ణమూర్తి మాట్లాడుతూ.. తెలుగుభాష ఔన్నత్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ప్రపంచ కథానిక పుట్టుపూర్వోత్తరాలు, నవలా సాహిత్య వికాసాన్ని వివరించారు. మదనపల్లెలో ఆర్.ఎస్.సుదర్శనం, జోలెపాళెం మంగమ్మ, వల్లంపాటివెంకటసుబ్బయ్య, మేడవరం నారాయణశర్మ, మల్లెలగురవయ్య, కరణంబాలసుబ్రహ్మణ్యంపిళ్ళై, గాడేపల్లిశివరామయ్య, పుష్పాంజలి, పఠాన్‌ఖాదర్‌వలీ లాంటి పూర్వ రచయితలను, కవితశ్రీ, ఎండపల్లిభారతి, మోహనవల్లి, రామిగానిఉమాదేవి, ఇండ్లూరిఅంజలి లాంటి వర్ధమాన రచయితలు, వారి రచనల గురించి విద్యార్థులకు పరిచయం చేశారు. వారంరోజులుగా జరుగుతున్న భాషా వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్విజ్, జాతీయాలు–సామెతలు, పొడుపుకథలు, కథలుచెప్పడం, వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కళాశాల సిబ్బంది నవలా రచయిత టీ.ఎస్.ఏ.కృష్ణమూర్తిని ఘనంగా సన్మానించారు.

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో

ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి అధ్యక్షతన తెలుగుభాషా దినోత్సవ, హాకీ క్రీడా మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుభాషా ఔన్నత్యాన్ని, హాకీ క్రీడలో ధ్యాన్‌చంద్ ప్రతిభా పాటవాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో తెలుగులెక్చరర్ టి.సాయిశంకర్‌రెడ్డి, సేగురెడ్డెప్పరెడ్డి, ఎన్ఎస్ఎస్.విద్యార్థినులు పాల్గొన్నారు.

- జ్ఞానోదయ కళాశాలలో కరస్పాండెంట్ కామకోటిప్రసాదరావు అధ్యక్షతన తెలుగుభాషాదినోత్సవ, ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీఎస్ఏ.కృష్ణమూర్తి, ఆర్టీసీ డిపోమేనేజర్ నిరంజన్, సీ.వి.చలపతి తదితరులు పాల్గొన్నారు.
- జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.కరస్పాండెంట్ డాక్టర్.ఆర్.గురుప్రసాద్ మాట్లాడుతూ.. భారతదేశానికి బంగారుపతకాలు సాధించిన ఘనత ధ్యాన్‌చంద్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.రమాదేవి, పీడీ.శరత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషపై పట్టు సాధించాలి

వాల్మీకిపురం: తెలుగు భాష తేనెలొలుకు అమ్మ భాష అని స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం శ్రీదేవి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణంలో భాషోత్సవాలలో భాగంగా తెలుగు భాషపై విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మనం ఏ స్థాయికి ఎదిగినా మన తెలుగు భాషలోనే మాట్లాడాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన మొదటి, రెండు, మూడవ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో నాగేశ్వర రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాతృభాషను పరిరక్షించుకుందాం

ములకలచెరువు: వాడుకభాష తెలుగును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంఈఓ వెంకటరమణ అన్నారు. మంగళవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు పండితులను సన్మానించారు. కస్తూర్బాపాఠశాల, వేపూరికోట ప్రాథమిక పాఠశాలలో బాలికలకు తెలుగులో పోటీ పరీక్షలు నిర్వహించారు.

గిడిగు రామ్మూర్తి సేవలు అమూల్యం

పెద్దతిప్పసముద్రం: తెలుగు వాడుక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి సేవలు అమూల్యమని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివకుమారి అన్నారు. మంగళవారం స్థానిక మోడల్ స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవంతో పాటు జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

తెలుగు వ్యవహారిక భాషకు ఆద్యుడు గిడుగు

పీలేరు : తెలుగు వ్యవహారిక భాషకు ఆద్యుడు గిడుగు రామ్మూర్తి అని ప్రముఖ కవి చలంకోట బురుజు మునిస్వామి అన్నారు. మంగళవారం స్థానిక వి.ఎస్.ఎన్ సిద్దార్థ, జెడ్పీ మెయిన్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంప్రదాయ మార్గాన్ని మలుపుతిప్పి సరళ వ్యవహారికంలో తెలుగు భాషను నడపడానికి గిడుగు ఆద్యుడయ్యాడని చెప్పారు. ప్రజాస్వామ్యం నందు అందరూ అక్షరాస్యులు కావాలని, అందుకు వ్యవహారికమైన భాషలోనే బోధన, అధ్యయనం జరగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డి, రెడ్డిశేఖర్‌రాజు, శ్రీరాములురాజు, మురళీధర్ రాజు, కరస్పాండెంట్ మాధవి, మెయిన్ స్కూల్ హెచ్‌ఎం సురేంద్రనాథరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కలకడలో..

కలకడ : మండలంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మాతృభాషలోనే మాట్లాడాలని ఎంఈఓ మునీంద్ర నాయక్, మండల ఆర్‌బీకే చైర్మన్ చింతకుంట హరినాథరెడ్డి, కెఎస్ మస్తాన్ అన్నారు. మంగళవారం గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా నిర్వహించే తెలుగుభాషా దినోత్సవం, ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయక్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.





వాల్మీకిపురం : నృత్యం చేస్తున్న విద్యార్థినులు, పెద్దతిప్పసముద్రంలో తెలుగు భాషా దినోత్సవ దృశ్యం , పీలేరు: మాట్లాడుతున్న కవి మునిస్వామి, కలకడ: గిడుగురామ్మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళి

కవులు, రచయితల చిత్రాల ప్రదర్శన


ఆదర్శ విద్యాలయంలో కవులు, రచయితల చిత్రాలను ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

బి.కొత్తకోట: తెలుగు ఔనత్యాన్ని చాటిచెప్పిన, తెలుగు భాష కోసం అహర్నిశలు శ్రమించిన వంద మంది మహా కవులు, రచయితల చిత్రాల ప్రదర్శన ఆకట్టుకుంది. తెలుగు భాష దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆదర్శ విద్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో గిడుగు వెంకట రామ్మూర్తి చిత్రంతోపాటు వందమంది చిత్రాలను ప్రదర్శించారు. తెలుగుపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వపోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శీనునాయక్ విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు తెలుగు భాష గొప్పతనంపై పాటలు పాడారు. కాగా స్థానిక రంగసముద్రంరోడ్డులో పాదాచారుల సంఘం తెలుగు భాష దినోత్సవం జరిపారు. గిడుగు చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. సంఘ ప్రతినిధి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగును వ్యవహారిక భాషగా చేసేందుకు గిడుగు వెంకట రామ్మూర్తి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆదికవి నన్నయ్య నుంచి శ్రీకృష్ణదేవ రాయులు, తిరుపతి వెంకట కవులు, విశ్వనాధ సత్యనారాయణ, శ్రీశ్రీ, గురుజాడ తెలుగుకు చేసిన సేవలను వివరించారు. నాగభూషణం, ఓలేటి శంకర, దేసు నరసింహులు, కృష్ణమూర్తి, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

రామసముద్రం: రామసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగుభాషకు వన్నెతెచ్చిన గిడుగురామ్మూర్తి చిత్రపటానికి ప్రిన్సిపాల్ మురళీధర్, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, గేయ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే ఆదర్శ పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవంను ప్రిన్సిపాల్ మునస్వామినాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పీలేరు రూరల్ : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కాకులారంపల్లె పంచాయతీలోని ఇందిరమ్మ కాలనీల్లో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు.

పంచాయతీలలో కార్యదర్శుల పాత్ర కీలకం


జ్యోతి వెలిగిస్తున్న డీపీఓ ధనలక్ష్మి

కురబలకోట: పంచాయతీలలో కార్యదర్శుల పాత్ర కీలకమని, ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాల సాధనకు బాధ్యతగా పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) ధనలక్ష్మి సూచించారు. మండలంలోని అంగళ్లు గోల్డన్‌వ్యాలీ కళాశాలలో గ్రామ కార్యదర్శులకు ఆరు రోజుల పాటు నిర్వహించే రెసిడెన్సియల్ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. విధి నిర్వహణ, బాధ్యతలు, క్రమశిక్షణ చర్యలు, ఉపాధి హామీ తదితర సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రోజు వారిపరిపాలనలో మరింత మెరుగైన అవగాహన పెంచుకోవాలన్నారు. లే అవుట్లు అనుమతులు, సుస్థిరాభివృద్ధి, స్వమిత్వ, సర్వే, మ్యాపింగ్ తదితర వాటిపై సమగ్ర అవగాహన పెంచుకోవాలన్నారు. నిర్ణీత సమయానికి శిక్షణకు హాజరై అవగాహన పెంచుకోవాలన్నారు.

పార్టీలకు అతీతంగా గడప గడపకూ సంక్షేమం

– ఎమ్మెల్యే నవాజ్‌బాషా


సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారుడికి అందిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

నిమ్మనపల్లె : కుల,మత, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ గడప గడపకూ సంక్షేమ పథకాలు అందించడం సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. నిమ్మనపల్లె మండలంలోని నిమ్మనపల్లె, గంగాపురంపల్లె, తిమ్మాపురం, జల్లావారిపల్లె తదితర గ్రామాల్లో మంగళవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ నరసింహులు, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ రమణారెడ్డి, సచివాలయాల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నాలుగున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. పథకాలు ఇలాగే కొనసాగి పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే జగనన్నకు తోడుగా ఉండాలన్నారు. మరోమారు జగనన్నను సీఎం చేసుకోవాలన్నారు. స్థానిక సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ప్రస్తావించిన చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుండటంతో చంద్రబాబుతో పాటు దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్‌కు కడుపులో మంట పుడుతోందన్నారు. పేదలకు మంచి జరుగుతుంటే చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందిస్తుండటంతో... మన రాష్ట్రంలోనే కాకుండా పక్క రాష్ట్రాల ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డిని ప్రశంసిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జయప్రకాష్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్‌రఫీ, సర్పంచులు సుబ్రహ్మణ్యం, చెంద్రాయుడు, నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, హోటల్‌రఫీ, వసీం, బాబ్‌జాన్, నవీన్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం


ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

తంబళ్లపల్లె: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పల్లెబాట నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ అనసూయమ్మ తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం గోపిదిన్నె పంచాయతీలో సర్పంచ్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పల్లెబాట నిర్వహించారు. పల్లెల్లో ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, చేకూరిన లబ్ధి, మౌలిక వసతులు వంటి విషయాలపై ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలు సంబంధిత అధికారులతో అక్కడికక్కడే పరిష్కరించారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు ఓ వరమన్నారు. ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు వైద్యం, పిల్లలకు చదువులపై ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకున్నారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో ఇంటివద్దకే డాక్టర్ వెళ్లి వైద్య సేవలు అందిస్తున్న చరిత్ర వైఎస్సార్‌సీపీదేన్నారు. గోపిదిన్నె హరిజనవాడలో డ్రైనేజీ కాలువలు, రాగిమానుదిన్నెపల్లెలో సీసీ రోడ్డు, తాగునీటి ట్యాంకు ఏర్పాటు చేయాలని చల్లావారిపల్లెకు లింకురోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఏపీవో అంజనప్ప, ఏపీఎం గంగాధర్, సింగిల్ విండో చైర్మన్ భార్గవ్‌రెడ్డి, నాయకులు కొత్తపల్లె నారాయణరెడ్డి, శివారెడ్డి, రంగారెడ్డి, రెడ్డెప్ప, కోటిరెడ్డి, వైవి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైటర్ల దోపిడీని అరికట్టాలని వినతి

మదనపల్లె : సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో రైటర్ల దోపిడీ నుంచి రైతులను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం, బీకేఎంయూ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ బావాజాన్‌ను కలిసి రైటర్ల దోపిడీపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మికసంఘం మదనపల్లె డివిజన్ కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నకలు, టెన్ వన్ అడంగల్, ఈసీ తదితర సేవలకు దరఖాస్తులు రాసేందుకు రైటర్లు రైతుల నుంచి అధిక మొత్తం వసూలు చేస్తున్నారన్నారు. చదువురాని అమాయక రైతులను మాయమాటలతో నిలువుదోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో అర్జీ రైటర్ ఒకరు రైతు వద్ద అర్జీ రాసి ఇచ్చేందుకు రూ.2,000 వసూలు చేశాడన్నారు. ఈ విషయమై అతడిని నిలదీస్తే రైతుపై దౌర్జన్యానికి దిగడమే కాకుండా బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. తక్షణమే రైటర్‌ల దోపిడీపై చర్యలు తీసుకుని రైతులను కాపాడాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి, రామకృష్ణ, నరసింహులు, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణపై అవగాహన

మదనపల్లె సిటీ: క్షయ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ లక్ష్మి అన్నారు. మంగళవారం రామారావు కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలకు క్షయ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ క్షయ సోకిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. క్రమం తప్పకుండా మందులు మింగించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్, సాయితేజ, జేరేషా, సల్మాన్, టీబీ సూపర్‌వైజర్ ప్రభాకర్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ ఉన్నత పాఠశాలలో త్రిసభ్య కమిటీ విచారణ

మదనపల్లె సిటీ: మదనపల్లె మండలం బాలాజీనగర్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా కలెక్టర్ గిరీషా ఆదేశాల మేరకు ఆర్డీవో మురళి ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీ విచారణ చేశారు. ఇటీవల పాఠశాల గణిత ఉపాధ్యాయురాలు నృజరత్ నఫీసా తమకు వద్దంటూ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనలు చేశారు. విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారంటూ ఆరోపించారు. ఈ విషయంపై డీవైఈఓ, ఎంఈఓ పలుసార్లు విచారణ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి గణిత ఉపాధ్యాయురాలు తమకు వద్దంటూ తీర్మానం చేశారు. ఈ విషయం జిల్లా కలెక్టర్, ఆర్డీవో, డీఈఓలకు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్డీవో మురళి, డీపీఓ ధనలక్ష్మి, డ్వామా ఏపీడీ నందకుమార్‌లతో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. ఎపాఠశాలలో కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులను విచారించారు.

రాష్ట్రంలో జనరంజక పాలన

– ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కేవీపల్లె : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో జనరంజక పాలన సాగుతోందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఎంపీపల్లె గ్రామ సచివాలయం పరిధిలోని వైకేపల్లె, వైకేపల్లె కాలనీ, రాచవారిపల్లె, గుట్టకింద హరిజనవాడ, కుంటిమేకలవారిపల్లె, కాశిబీడు హరిజనవాడ, కాశిబీడు వడ్డిపల్లె, గర్నిమిట్ట గ్రామ సచివాలయ పరిధిలోని మోటుపల్లె వాండ్లపల్లె, గాజులవారిపల్లె, గోడావాండ్లపల్లెలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ప్రతి ఇంటి వద్దకు ప్రభుత్వం నుంచి ఆ కుటుంబానికి అందిన లబ్ధి చదివి వినిపించారు. గ్రామాల్లో రోడ్లు, కాలువల సమస్యల గురించి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. నిత్యావసర సరుకులు సక్రమంగా అందడం లేదని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో రెవెన్యూ అధికారులతోపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల పంపిణీపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, పరిస్థితి సరిదిద్దాలని ఆదేశించారు. నీటి సమస్య ఉన్న గ్రామాల్లో తాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గుట్టకింద హరిజనవాడకు జెడ్పీ నిధులతో రోడ్డు వేయడానికి ప్రతిపాదనలు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, యూత్ కన్వీనర్ గజ్జెల శీనరెడ్డి, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, సర్పంచ్ రత్నాకర్‌రెడ్డి, ఎంపీటీసీ ఈశ్వరయ్య, నాయకులు ధర్మారెడ్డి, ఎలిశెట్టి వెంకటరమణ, రెడ్డెప్పరెడ్డి, వినేష్‌రెడ్డి, విజయరెడ్డి, రవిచంద్రారెడ్డి, సురేంద్రరెడ్డి, సుధాకర, మహేష్, పొత్తపు సతీష్‌రెడ్డి, రామకొండారెడ్డి, జయరామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధి పనులు వేగం


దేవులచెరువు పల్లెబాటలో ప్రజాప్రతినిధులు

ములకలచెరువు: ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చొరవతోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని ఎంపీపీ సాయిలీలా, సర్పంచు ప్రభావతమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని దేవులచెరువు పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ప్రజలన నుంచి వచ్చిన వినతులను సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. రాజుగారిపల్లె వద్ద ఏర్పాటు చేసిన బీటీ రోడ్డు శిలాఫలకాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. ప్రతి పల్లెకు తారు రోడ్లు, సీసీ రోడ్లు, తాగునీటి బోర్లు వేయించిన ఘనత ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిదేనని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నరసింహులు, నాయకులు చక్రపాణి నాయుడు, రవిశేఖర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, బాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, విశ్వనాథ్, రెడ్డెప్పరెడ్డి, కేశవరెడ్డి, రెడ్డిశేఖర్, అధికారులు ఉన్నారు.

జగన్ పాలనలో పల్లెలు సుభిక్షం

బి.కొత్తకోట: సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పల్లెలు సుభిక్షంగా ఉన్నాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎస్.ప్రదీప్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మీనరసమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని సూరప్పగారిపల్లె పంచాయతీలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు మంజూరు, సమస్యలపై ఆరా తీశారు. ఎంపీడీఓ శంకరయ్య, సర్పంచులు రామక్క, భీమగాని నాగిరెడ్డి, ఎంపీటీసీ ఎ.గౌతమి, ఉపసర్పంచు వేణుగోపాల్‌రెడ్డి, బుడ్డల వెంకటరెడ్డి, పీఏ మస్తాన్, వ్యవసాయ మండలి జిల్లా సభ్యులు కుమార్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ అరుణ్‌కుమార్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, టి.మునిరాజ పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం జగనన్న లక్ష్యమని ప్రజా ప్రతినిధులు, నాయకులు మహమూద్, శివన్న, కొండా సిద్దార్థ, డ్రిప్ రమణ అన్నారు. పల్లెబాటలో భాగంగా మంగళవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు రంగసముద్రం పంచాయతీలో పర్యటించారు. ఎంపీడీఓ గిరిధర్‌రెడ్డి, తహశీల్దార్ విద్యాసాగర్, సర్పంచ్ బొక్కసం శివప్రసాద్, ఎంపీటీసీ సుజాత, స్థానిక, మండల నాయకులు సవరాల రవిశంకర్, విసనకర్ర సుబ్రమణ్యం, చలపతి, రామిరెడ్డి, చాప సుబ్రమణ్యం పాల్గొన్నారు.

పెద్దమండ్యం: ప్రజల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక అన్నారు. మండలంలోని పెద్దమండ్యం పంచాయతీలోని ఉప్పరపల్లె, చెరువుకిందపల్లె, కుంటలకాడపల్లె, బిక్కావాండ్లపల్లె, రెడ్డివారిపల్లె, రెడ్డివారిపల్లె హరిజనవాడ, బురుజుకురవపల్లె, చిన్నకురవపల్లె, మిట్టమాలపల్లె, వడ్డిపల్లె, దొమ్మరపల్లె గ్రామాలలో మంగళవారం ప్రజాప్రతినిధులు, అధికారులు పల్లెబాట నిర్వహించారు. జెడ్పీటీసీ పీరమ్మ, వైస్ ఎంపీపీ జయచంద్రారెడ్డి, ఎంపీడీవో శ్రీధర్‌రావు, డిప్యూటీ తహశీల్దార్ గౌరీశంకర్, ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.